# REPORT ON TENANT FARMERS IN AP - 2025



ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం

PEOPLES PULSE
*an ear to the ground*

PEOPLES PULSE
an ear to the ground

AIKS
ALL INDIA KISAN SABHA

# కౌలురైతుల సమస్యలపై అభిప్రాయ సేకరణ

## 20 సెప్టెంబర్-20 అక్టోబర్ 2025

# కౌలు రైతుల సమస్యలపై అభిప్రాయం సేకరణ

# ప్రాథమిక సమాచారం

కౌలు రైతు పేరు :................................, తండ్రి/ భర్త పేరు : ..................................

వయస్సు : ................................., ఆధార్ నెంబర్ : ................................

కౌలు రైతు పూర్తిచిరునామా : ఇ.నెం: ................, గ్రామం : ............................

మండలం : ............................, జిల్లా : ................................., సెల్‌నెం: ...............................

కౌలు రైతు కుటుంబంలోని సభ్యుల సంఖ్య : .............................

కౌలు రైతు సామాజికవర్గం : .................................(బీసీ/ఎస్సీ/ ఎస్టీ/ మైనార్టీ/ ఓసి),

సబ్‌క్యాస్ట్ : ............................

సర్వేచేసిన వారి పేరు/ సంతకం/ సెల్‌నెం : .................................

---

1. మీకు స్వంత వ్యవసాయ భూమి ఉందా?

   ఎ) ఉంది బి) లేదు

2. ఉంటే ఎంత వ్యవసాయ భూమి ఉంది?

   ............................ ఎకరాలు

3. మీరు ఎన్ని సంవత్సరాలుగా కౌలు రైతుగా ఉన్నారు? (ఆప్షన్లను టిక్ చేయడంతో పాటు ఎన్ని సంవత్సరాలో కూడా 'ఇ' ఆప్షన్‌లో పొందుపర్చండి)

   ఎ) 1 నుండి 5 సం.. బి) 6-10 సం. సి) 11-20 సం.

   డి) 20 సం.లకుపైగా ఇ)................

4. మీరు ఎంత భూమి కౌలుకు తీసుకున్నారు?(ఆప్షన్లను టిక్ చేయడంతో పాటు ఎన్ని సంవత్సరాలో కూడా 'ఇ' ఆప్షన్‌లో పొందుపర్చండి)

   ఎ) ఒక ఎకరం కంటే తక్కువ బి) 1 నుండి 3 ఎకరాలు

   సి) 4 నుండి 10 ఎకరాలు డి) 10 ఎకరాలకు పైగా ఇ)......................

5. మీరు కౌలు రైతుగా ఉండటం వల్ల సామాజికంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా?

   ఎ) ఎదుర్కొంటున్నాం బి) ఎదుర్కోవడం లేదు సి)............................

**6.** **మీరు కౌలు రైతులు కావడం వల్ల మీరు గాని మీ కుటుంబసభ్యులు గాని ఇతర పనులకు వెళ్తున్నారా?**

ఎ) వెళ్తున్నాం బి) వెళ్లడం లేదు సి) మా పొలంలోనే పనిచేసుకుంటున్నాం

డి) ..............................

**7.** **మీరు కౌలు ఒప్పందం భూయజమానితో ఏ రూపంలో చేసుకున్నారు?**

ఎ) రాతపూర్వక ఒప్పందం బి) మాట ఒప్పందం

సి) రెవెన్యూ రికార్డులలో నమోదు ద్వారా డి) ..........................

**8.** **భూయజమాని ప్రతీ సంవత్సరం మీకు కౌలుకు భూమి ఇస్తున్నారా? అకస్మాత్తుగా కౌలుకు ఇవ్వడం లేదా?**

ఎ) ప్రతీ సంవత్సరం ఇస్తున్నారు బి) అప్పుడప్పుడు ఇవ్వడం లేదు

సి) కౌలు రైతును మారుస్తున్నారు డి) ...............................

**9.** **భూయజమాని మీకు కౌలుకు ఇవ్వకుండా అకస్మాత్తుగా తొలగించడానికి కారణం ఏమిటి?**

ఎ) కౌలు సమయానికి చెల్లించకపోవడం బి) ..............................

**10.** **మీరు ఏ పంటలు పండిస్తున్నారు?**

ఎ) వరి బి) కూరగాయలు సి) పత్తి డి) మిరప

ఇ) పొగాకు ఎఫ్) ఇతర పంటలు ....................

**11.** **మీరు కౌలు రూపంలో సంవత్సరానికి ఎకరానికి భూ యజమానికి ఎంత చెల్లిస్తున్నారు?**

ఎ) ......................

**12.** **భూయజమానికి కౌలు ఏ రూపంలో చెల్లిస్తున్నారు?**

ఎ) నగదు బి) పంటలో భాగం సి) రెండూ డి) బ్యాంకు ద్వారా............

**13.** **భూ యజమానులకు మీరు చెల్లిస్తున్న కౌలు రేట్లు గత కొన్ని సంవత్సరాల్లో ఏవిధంగా మారాయి?**

ఎ) పెరిగాయి బి) పెరగలేదు సి) తగ్గాయి డి) ..................

**14.** **కౌలురైతుగా మీరు ఎదుర్కొంటున్న ప్రధానమైన ఆర్థిక సమస్యలు ఏమిటి?**

ఎ) అధిక కౌలు బి) విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలిరేట్లు

సి) అధిక వడ్డీలతో అప్పులు ఎఫ్) గిట్టుబాటుధర జి) మార్కెటింగ్ సమస్యలు హెచ్) ............

**15.** **మీకు ప్రస్తుం ఎంత అప్పు ఉంది?**

ఎ) 50 వేల కన్నా తక్కువ బి) 50 వేల నుండి 1 లక్షా యాభైవేలు

సి) 1 లక్షా యాభై వేల నుండి 3 లక్షల డి) 3 లక్షల నుండి 5 లక్షల వరకు

ఇ) 5 లక్షల పైన

**16.** **మీరు వ్యవసాయానికి కావాల్సిన పెట్టుబడికి ఎవరిపై ఆధారపడుతున్నారు?**

ఎ) జాతీయబ్యాంకులు బి) కో-ఆపరేటివ్ బ్యాంకులు సి) వడ్డీవ్యాపారస్థులు

డి) మిల్లర్లు ఎఫ్) భూయజమానులు జి) బంధువులు

హెచ్) కుటుంబసభ్యులు ఐ) వ్యాపారస్థులు/ దళారులు

**17.** **ప్రయివేటు వ్యక్తుల దగ్గర మీరు తీసుకునే అప్పుకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారు?**

.........................................

**18.** **మీకు సంవత్సరానికి వ్యవసాయం చేయడానికి ఎంత పెట్టుబడి అవసరం అవుతుంది?**

.........................................

**19.** **మీరు బ్యాంకుల నుండి పంటరుణాలు పొందగలుగుతున్నారా?**

ఎ) పొందగలుగుతున్నాం బి) పొందలేకపోతున్నాం సి) .............................

**20.** **పొందితే ... మీరు బ్యాంకు నుండి పంట రుణాల కింద ఎంత తీసుకున్నారు?**

.......................................

**21.** **పొందకపోతే .... దానికి కారణాలు ఏమిటి?**

ఎ) భూయజమాని సహకరించకపోవడం బి) కౌలురైతులకు రుణసదుపాయం లేకపోవడం

సి) .......................................

**22.** **కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు, సహాయం అందుతోందా?**

ఎ) అందుతుంది బి) అందడం లేదు సి) ............................

**23.** **కౌలు రైతులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయాలు, రుణాలు, సబ్సిడీలు వారికి అందకుండా భూయజమానులే పొందుతున్నారా? లేక కౌలు రైతులు పొందుతున్నారా?**

ఎ) కౌలురైతులే పొందుతున్నారు బి) భూయజమానులు పొందుతున్నారు

సి) ఇద్దరు పొందుతున్నారు డి) ............................

**24.** **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకాలు పొందడానికి కౌలురైతులకు యాక్సెస్ ఉందా?**

ఎ) రైతుభరోసా బి) ఇన్‌పుట్ సబ్సిడీలు సి) పంటబీమా డి) పంటనష్టపరిహారం

ఇ) .................... ఎఫ్) ఏమీలేవు

**25.** **కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పొందడానికి యాక్సెస్ లేకపోవడానికి ప్రధానకారణం ఏమిటి?**

ఎ) కౌలురైతులకు గుర్తింపు లేకపోవడం బి) డాక్యుమెంటేషన్ సమస్యలు

సి) పథకాల పట్ల అవగాహన లేకపోవడం డి) .........................

**26.** **మీకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు గుర్తింపు కార్డును ఇచ్చిందా?**

ఎ) ఇచ్చింది బి) ఇవ్వలేదు

**27.** **ఈ క్రాపింగ్ బుకింగ్‌లో మీరు మీ పేరును నమోదు చేసుకున్నారా?**

ఎ) నమోదు చేసుకున్నాం బి) నమోదు చేసుకోలేదు సి) పెండింగ్‌లో ఉంది డి) ..................

**28.** **పంటల బీమాను మీరు చేయించుకున్నారా?**

ఎ) చేయించుకున్నాం బి) చేయించుకోలేదు సి) ........................

**29.** **మీరు ఏదైనా పంట సాగుచేయడానికి ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారు?**

..........................................

**30.** మీరు కౌలు చేస్తున్న భూమిలో మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఎంత మంది శ్రమిస్తున్నారు?

..........................................

**31.** మీరు కౌలు చేస్తున్న భూమిలో మీ కుటుంబసభ్యులు కాకుండా ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు?

..........................................

**32.** మీరు సంవత్సరానికి కూలీలకు ఎంత సొమ్ము చెల్లిస్తున్నారు?

..........................................

**33.** మీరు కౌలుకు సాగుచేస్తున్న భూమిలో ఒక పంటకు సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది?

..........................................

**34.** మీ ఖర్చులుపోను సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది?

ఎ) ....................................... బి) ఏమీ మిగలడం లేదు సి) నష్టంవస్తోంది

డి) నష్టం ...............................

**35.** కౌలు రైతులు పండించిన పంటలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అనుకుంటున్నారా ? లేక ప్రయివేటు మార్కెట్లో అమ్ముకుంటున్నారా?

ఎ) ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో బి) ప్రయివేటు మార్కెట్లో

సి) దళారులకు డి) .......................

**36.** మీరు పండించిన పంటకు మద్దతు ధర లభిస్తోందా?

ఎ) మద్దతు ధర లభిస్తోంది బి) మద్దతు ధర లభించడం లేదు సి) ...................

**37.** కౌలు రైతులను భూయజమాని నీటివనరులు, బోర్‌వెల్స్ ఉపయోగించుకోవడానికి అనుమతిస్తారా?

ఎ) అనుమతిస్తారు బి) అనుమతించరు సి) వినియోగించడానికి అదనంగా చెల్లించాలి

డి) ....................................................

**38.** కౌలు రైతుల సమస్యలను రాజకీయపార్టీలు పట్టించుకుంటున్నాయా?

ఎ) పట్టించుకుంటున్నాయి బి) పట్టించుకోవడం లేదు సి) తెలియదు

**39.** కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీరు భావిస్తున్నారు? (ఒక లైన్లో సమాధానాలు నమోదు చేయండి)

ఎ) ............................................

బి) ............................................

సి) ............................................

**40.** కౌలు రైతుల సంక్షేమం విషయంలో ఏ ప్రభుత్వం పని తీరు బాగుంది? (ఒక లైన్లో సమాధానాలు నమోదు చేయండి)

ఎ) కేంద్రప్రభుత్వం బి) రాష్ట్రప్రభుత్వం సి) రెండూ ప్రభుత్వాలు

◆◆◆

# కౌలు రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు...

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో, అవశేష ఆంధ్రప్రదేశ్లో కౌలురైతులను ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అత్యధిక శాతం మంది కౌలురైతులు భావిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం, పీపుల్స్ పల్స్ రీసర్చ్ సంస్థ కలిసి నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడైంది.
- కౌలురైతుల సమస్యలను ఏ రాజకీయపార్టీ పట్టించుకోవట్లేదని 92.1 శాతం మంది కౌలురైతులు తెలుపగా, పట్టించుకుంటున్నారని కేవలం 6.1, తెలియదని 1.9 శాతం మంది తెలిపారు.
- రాష్ట్రవ్యాప్తంగా కౌలురైతుల సమస్యలపై 20 సెప్టెంబర్ నుండి 20 అక్టోబర్ వరకు ఒక నెలరోజులపాటు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం క్షేత్రస్తాయిలో 26 జిల్లాల్లో సర్వే నిర్వహించి దాదాపు 3000 శాంపిల్స్ సేకరించింది. ఒక్కొక్క జిల్లానుండి 100 నుండి 125 శాంపిల్స్ సేకరించడం జరిగింది.
- క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వే ప్రకారం కౌలురైతుల్లో దాదాపు 70 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందినవారే ఉన్నట్లు వెల్లడైంది.
- ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం సభ్యులు సేకరించిన డేటాను పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ డేటా ఎంట్రీ చేసి, అనాలసిస్ చేసి నివేదికను రూపొందించింది.
- కౌలురైతులకు గుర్తింపు కార్డు ఇచ్చిందా అని ప్రశ్నించినప్పుడు 87.7 శాతం మంది ఇవ్వలేదని కేవలం 12.3 శాతం మాత్రమే ఇచ్చిందని తెలిపారు.
- రాష్ట్రంలో కౌలురైతులు కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దానికి ప్రధాన కారణం 2024 ఎన్నికల్లో కౌలురైతులకు ఇస్తామన్న గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడమే.
- కౌలు రైతుల గుర్తింపునకు ప్రతిబంధకంగా తయారయిన పంట సాగుదారు హక్కు చట్టం (సిసిఆర్సి) స్థానంలో కొత్తగా చట్టం తెస్తామని కూటమి హామీ ఇచ్చినా ఇది అమలుకాకపోవడం పట్ల కౌలురైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడైంది.

- కూటమి ప్రజాగళం పేరిట విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి అన్నీ సంక్షేమ పథకాలతో పాటు, పంటల భీమాను వర్తింపజేస్తామని హామీ ఇచ్చి 17 నెలలు కావొస్తున్నా... ఇది కార్యరూపం దాల్చకపోవడంతో కౌలు రైతులు కూటమి ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు.

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలోనే కౌలు రైతుల కోసం చట్టం తీసుకొస్తామని ప్రకటించినా ఈ చట్టాన్ని తీసుకురాకపోవడం పట్ల కౌలురైతులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- కౌలురైతుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రశ్నిస్తే తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయాలని 27.4 శాతం, గుర్తింపు కార్డు ఇవ్వాలని 22.7 శాతం, పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని 12.9 శాతం, పెట్టుబడికి రుణాలు మంజూరు చేయాలని 10.9 శాతం, రుణమాఫీ చేయాలని 10.5 శాతం మంది కోరారు.

- వ్యవసాయం చేయడానికి పెట్టుబడి సంవత్సరానికి ఎంత అవసరమౌతోందని కౌలురైతులు ప్రశ్నించినప్పుడు 60 వేలకు పైన 34.3 శాతం , 40 వేల నుండి 60 వేల వరకు 23.8 శాతం, 25 వేల నుండి 45 వరకు 34.8 శాతం, 10 వేల నుండి 25 వేల వరకు 7.2 శాతం మంది కౌలురైతులు తెలిపారు.

- వ్యవసాయానికి కావాల్సిన పెట్టుబడి సహాయానికి ఎవరిపైన ఆధారపడుతున్నారని కౌలురైతులను ప్రశ్నించగా వడ్డీ వ్యాపారుస్థుల నుండి 38.1, రైస్ మిల్లర్లు, దళారులు, వ్యాపారస్థుల నుండి 28.8, కోఆపరేటివ్ బ్యాంకులు నుండి 13.5, భూయజమానుల నుండి 12.7, జాతీయ బ్యాంకుల నుండి 2.5 శాతం ఆర్థిక సహాయం పొందుతున్నామని కౌలురైతులు తెలిపారు.

- ప్రైవేట్ వ్యక్తుల దగ్గర తీసుకునే అప్పుకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారని ప్రశ్నించినప్పుడు అత్యధిక శాతం కౌలురైతులు 2 రూపాయలు చెల్లిస్తున్నామని 79 శాతం మంది తెలిపారు. రూపాయిన్నర చెల్లిస్తున్నామని 6.7 శాతం, ఒకరూపాయి చెల్లిస్తున్నామని 1.8 శాతం, 3 రూపాయలు చెల్లిస్తున్నామని 8.2 శాతం మంది తెలిపారు.

- ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారని కౌలురైతులను ప్రశ్నించగా 60 వేల పైన 26.5, 40 వేల నుండి 60 వేల వరకు 21.5 శాతం, 20 వేల నుండి 40 వేల వరకు 33.8 శాతం, 10 వేల నుండి 20 వేల వరకు 13.3 శాతం పెట్టుబడి పెడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది.

- ఒక పంట సాగుచేస్తే సంవత్సరానికి ఎంత ఆదాయం కౌలురైతులకు వస్తుందని ప్రశ్నిస్తే 25 వేల పైన ఆదాయం వస్తోందని 28.1 శాతం, లాభం లేదు, నష్టం లేదని 19.4 శాతం మంది తెలుపగా, నష్టం వస్తోందని 15.4 శాతం మంది తెలిపారు.
- కూలీలకే దాదాపు 69.8 శాతం ఖర్చు చేస్తున్నామని కౌలురైతులు తెలిపారు.
- ప్రస్తుతం మీకు ఎంత అప్పు ఉందని కౌలురైతులను ప్రశ్నించగా 5 లక్షల పైన 20.4 శాతం, 3 లక్షల నుండి 5 లక్షల వరకు 14.5 శాతం , లక్షన్నర నుండి 3 లక్షల వరకు 34.6 శాతం, 50 వేల నుండి లక్షా 50 వేల వరకు 21.5 శాతం, 50 వేల కన్నా తక్కువ 9 శాతం మందికి అప్పు ఉన్నట్లు క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడ్కెంది.
- కౌలురైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ధరలు, కూలీరేట్లు, యంత్రాల అద్దెలు పెరిగిపోవడమని 67.2 శాతం మంది  తెలుపగా అధిక కౌలు వల్ల అని 12.5 శాతం, గిట్టుబాటు ధరలు రాకపోవడం వల్ల  అని 10.8 శాతం, అధికవడ్డీలతో అప్పులు పెరిగిపోవడం అని 5.5 శాతం, మార్కెటింగ్ సమస్యల వల్ల అని 4 శాతం మంది చెప్పారు.
- కౌలురైతులు ముఖ్యంగా ఎరువుల విషయంలో, పంట నష్టం వచ్చినప్పుడు భూయజమాని కౌలుతగ్గించకపోవడం, అకాలవర్షాలు, కరువు కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ప్రకటించే అరకొర సహాయం కూడా కౌలురైతులకు అందకపోవడం తదితర సమస్యలు ఎదుర్కొంటన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడ్కెంది.
- ఎకరానికి కౌలు ఎంత చెల్లిస్తున్నారని ప్రశ్నించినప్పుడు కొంతమంది నగదు రూపంలో చెప్పగా, కొంత మంది బస్తాలు (ధాన్యం) రూపంలో తెలిపారు.
- సంవత్సరానికి 35 వేల పైన భూయజమానులకు కౌలు చెల్లిస్తున్నామని 5.1శాతం , 25 వేల నుండి 35 వేలు అని  8.7 శాతం, 10 వేల నుండి 25 వేలు 27.3 శాతం, 10 వేల కన్నా తక్కువ అని 22.4 శాతం మంది తెలిపారు.
- సంవత్సరానికి ఎకరానికి 20 నుండి 30 బస్తాలు (ధాన్యం) భూయజమానులకు కౌలుకింద పంటలో భాగం ఇస్తున్నామని 13.2, 15 నుండి 20 బస్తాలు (ధాన్యం) 8.7, 10 నుండి 15 బస్తాలు (ధాన్యం)  14.5 శాతం మంది ఇస్తున్నామని వారు తెలిపారు.

- కౌలు ఒప్పందం మాట రూపంలోనే చేసుకుంటామని 92.3 తెలుపగా, రాతపూర్వకంగా ఒప్పందం చేసుకుంటామని 3.9, రెవెన్యూ రికార్డులో నమోదు ద్వారా 2.6 శాతం తెలిపారు.
- 10 ఎకరాలకు పైగా కౌలు తీసుకుంటున్న రైతులు 15.9 శాతం, 4 నుండి 10 ఎకరాలు 34.8 శాతం, 1 నుండి 3 ఎకరాలు 43.6 శాతం, ఒక ఎకరం కంటే తక్కువ 5.7 శాతం మంది భూయజమానుల నుండి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది.
- 20 సంవత్సరాలకు పైగా కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతులు 35.5 శాతం ఉండగా, 11 నుండి 20 సంవత్సరాల వరకు 17.4 శాతం, 6 నుండి 10 సంవత్సరాలు 20 శాతం, 1 నుండి 5 సంవత్సరాల వరకు 27 శాతం మంది ఉన్నారు.
- సామాజికంగా మీరు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని ప్రశ్నించినప్పుడు, భూయజమానులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఉచితంగా సర్వీస్ చేయవలసి వస్తుందని, బడుగుబలహీనవర్గాల వారి నుండి ఎక్కువ వడ్డీ వసూలు చేస్తూ తమ సామాజికవర్గానికి మాత్రం తక్కువ వడ్డీకే అప్పులు ఇస్తున్నట్లు కౌలురైతులు తెలిపారు. కౌలు రేట్ల విషయంలో కూడా ఇటువంటి వ్యత్యాసాలు ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది.
- ఒక్కరికే ప్రతి సంవత్సరం కౌలుకు ఇస్తే భూమి మీద కౌలురైతులకు హక్కులు వస్తాయనే ఆందోళనలో భూయజమానులకు ఉన్నట్లు ఈ సర్వేలో తేలింది.
- కౌలుకు ఇచ్చిన భూములపై భూయజమాని ముందుగానే పంటరుణాలు తీసుకుంటున్నారని, భూయజమానులు బ్యాంకుకు బకాయి ఉంటే వారి భూములు సాగుచేస్తున్న కౌలురైతులకు పంటరుణాలు ఇవ్వడం లేదని సర్వేలో తేలింది.
- క్షేత్రస్థాయిలో సర్వే సందర్భంగా కౌలురైతులతో మాట్లాడినప్పుడు నూతనంగా తీసుకొస్తామని చెప్పిన కౌలు చట్టంపై కూటమి ప్రభుత్వం యూటర్న్ తీసుకుందనే భావనలో అత్యధిక శాతం మంది కౌలురైతులు ఉన్నారు.
- రాష్ట్రప్రభుత్వానికి కౌలు చట్టాన్ని తీసుకురావాలనే చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలు లేకపోయినా ఆర్డినెన్స్ ద్వారా ఈ చట్టాన్ని తీసుకొని రావచ్చనే పలుచోట్ల కౌలురైతులు తెలిపారు.

- కౌలుదారులకు కొత్త చట్టం తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 5 సదస్సులు నిర్వహించి కౌలు రైతులు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవాసంస్థల నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈ సేకరించిన సమాచారాన్ని చెత్త బుట్టలో వేశారా? లేక పరిగణలోనికి తీసుకుంటారా? అనే విషయం పై స్పష్టత లేదని పలు చోట్ల రైతులుతెలిపారు.

- ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా కౌలు రైతులకు భూయజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని చెప్పినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు కావొస్తున్నా కౌలు చట్టం అమలు కాలేదు, గుర్తింపు కార్డులు అందలేదు.

- గుర్తింపు కార్డులు లేకపోవడంతో బ్యాంకులు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం లేదు, దీంతో వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తోంది, అప్పుల భారం పెరుగుతోంది.

- ఈ పంటలో నమోదు చేసుకోలేకపోవడంతో వరదలు, తుఫానుల వల్ల పంట నష్టపోయిన కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు అందడం లేదు, ఆర్థికంగా నష్టపోతున్నారు.

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కౌలు రైతులు పంటలు అమ్ముకునే అవకాశం లేకుండా పోయింది, గుర్తింపు లేకపోవడంతో దళారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోంది.

- వర్షాభావం, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గుతోంది. కానీ కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదు.

- చాలా మంది కౌలు రైతులు నోటి మాటతో ఒప్పందాలు చేసుకుని భూమిని తీసుకుంటారు. దీనివల్ల భూయజమానులతో వివాదాలు వచ్చినప్పుడు వారికి చట్టపరమైన రక్షణ లభించడం లేదు, ఫలితంగా సాగుచేయడానికి భూమిని, భూమిలో పెట్టిన పంటను కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.

- ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు చేయడం గురించి కౌలు రైతులకు తగిన శిక్షణ లేదా సాంకేతిక సమాచారం అందడం లేదు, దీంతో దిగుబడి తగ్గుతోంది.

- కౌలు రైతులు పంటల బీమా పథకాల్లో చేరలేకపోతున్నారు, ఎందుకంటే వారి వద్ద భూమి యాజమాన్య పత్రాలు లేవు. దీనివల్ల పంట నష్టపోయినప్పుడు వారికి ఎలాంటి భరోసా లేదు.

- రైతు భరోసా పథకం కౌలు రైతులకు సహాయం చేయడానికి ప్రవేశపెట్టబడినప్పటికీ, అర్హత పత్రాలు లేకపోవడం, అవగాహన లోపం వల్ల చాలా మందికి ఈ పథకం ప్రయోజనం అందడం లేదు.

- భూ యజమాని తీసుకునే రుణంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ కౌలు రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలను మంజూరు చేయాలని కౌలు రైతులు కోరుతున్నారు.
- కౌలు రక్షణ చట్టాన్ని ఆర్డినెన్స్ ద్వారా కూటమి ప్రభుత్వం వెంటనే తీసుకొచ్చి కౌలు రైతులకు భరోసా ఇవ్వాలని, అవసరమైతే ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించైనా ఈ చట్టాన్ని తీసుకొనిరావాలని అత్యధిక శాతం మంది కౌలురైతులు కోరుతున్నారు.
- కోనసీమ జిల్లా... ఐ. పోలవరం గ్రామంలో ఒక సామాన్య రైతు చెప్పిన ఈ యదార్థ కథ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కౌలు రైతుల పరిస్థితి అద్దం పడుతుంది. దాదాపు రాష్ట్రంలోని కౌలు రైతులంతా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు.
- కౌలుకు సాగు చేస్తే రెండు ఎకరాలకు దిగుబడి 140 బస్తాలు వస్తాయి.(మొదటి పంటకు 60బస్తాలు,రెండో పంటకు 80బస్తాలు) ఒక బస్తా 75 కేజీలని మన గమనంలో ఉండాలి.
- రెండు ఎకరాలు కలిగిన భూ యజమానికి రూ.కౌలు నిమిత్తం 48 బస్తాలు ఇవ్వాలి.(అంటే రెండు పంటలకు కలిపి ఎకరాకు 24బస్తాలు)కౌలు పోను102 బస్తాలు మిగులుతుంది.
- 102 బస్తాలు ఐ రూ. 1600లకు అమ్మితే వచ్చే ఆదాయం రూ. 163,000.(ఒకబస్తాను రూ. 1600లకు అమ్మితే)
- పెట్టుబడి రెండు ఎకరాలకు రెండు పంటలకు కలిపి రూ. 1,40,000. (మొదటి పంటకు రూ. 60వేలు,రెండో పంటకు రూ. 80వేలు)
- పెట్టుబడికి తెచ్చిన అప్పుకు వడ్డీ సుమారు రూ. 20వేలు కలుపు కుంటే
- మొత్తం రూ. 1,60,000. మొత్తం ఆదాయంలో నుంచి ఖర్చులు తీసివేస్తే రూ. 3000వేలు మిగులుతుంది.
- సంవత్సరం మొత్తం కష్టపడితే ఒక రైతు కుటుంబానికి రూ. 3000, రోజుకు రూ. 8లు మిగులుతుంది.
- భూమి సారం,విత్తన నాణ్యత,నీటి లభ్యత,వాతావరణం అనుకూలం,తెగుళ్ళ లేకుండా ఉండి కూలీలు తక్కువ ఉపయోగించుకుని, సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటే ఆ సమయంలో మార్కెట్ లో కనీసం మద్దతు ధరలు దక్కించుకుంటే ఆ మేరకు అప్పులు లేకుండా బయట పడతాడు లేకపోతే కోలుకోలేని దెబ్బ తింటాడు.

## భూ యజమానికి లాభాలు

- భూ యజమానికి పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 20,000 మూడు దఫాలుగా ఇస్తున్నాయి.
- బ్యాంకు నుంచి రెండు ఎకరాలకు "స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ "ప్రకారం సుమారు రూ. 80 వేలు రుణం తీసుకుంటాడు. లక్ష రూపాయలు లోపు రుణం తీసుకున్న వారికి సకాలంలో చెల్లిస్తే సున్నా వడ్డీ కింద బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. ఆ భూ యజమాని బ్యాంకుకు వడ్డీ కట్టవలసిన అవసరం లేదు. పైగా ఆ రూ. 80వేలు బయట వ్యక్తులకు వడ్డీకి నూటికి రెండు రూపాయల చొప్పున ఇస్తే సుమారు రూ. 20 వేలు ఆదాయం వస్తుంది.
- కౌలు రూపంలో రెండు ఎకరాలకు గాను సుమారు రూ. 78 వేలు పైగా ఆదాయం వస్తుంది. సంవత్సరానికి రూ. ఒక లక్ష 18వేలు ఆదాయం భూ యజమానికి సమకూరుతుంది.
- భూ యజమానులు సంపాదించిన డబ్బులు బ్యాంకులో పెడితే ఆదాయ పన్ను చెల్లించాలి. భూములకు ఎటువంటి పన్నులు లేవు కాబట్టి భూములు కొనుగోలు చేసి ఆదాయాన్ని ఆదా చేసుకుకోవడానికి ఇది భూమి కొనుగోలు ఒక వనరుగా మారింది.
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కౌలు ధాన్యం మరియు ఇతర పంటలు అమ్ముకున్నప్పుడు మద్దతు ధరతో పాటు కాటా, హమాలీ కూలీ,రవాణా ఖర్చులు కూడా ఇస్తున్నాయి. పంటల ధరలు మాత్రమే లెక్కగట్టి కౌలురైతులకు ఇస్తున్నారు. కాటా కూలీ,హమాలీ కూలీ,రవాణా చార్జీలు మాత్రం భూ యజమానులే ఉంచుకుంటున్నారని కౌలురైతులు చెబుతున్నారు. ఇది ఒక కనిపించని మరోక ఆదాయం.
- సబ్సిడీ వ్యవసాయంత్ర పరికరాలు ముఖ్యంగా (ట్రాక్టర్ లాంటి) కూడా భూ యజమానులకే ఇస్తున్నారు. వీటిని ఆ గ్రామంలో కౌలు రైతులకు రెంట్ కు ఇస్తున్నారు. ఇది లెక్కలోకి రాని అదనపు ఆదాయం.
- రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంటల అమ్ముకునే సందర్భంలో పంటల ధరలు పోయినప్పుడు అప్పుడప్పుడు బోనాస్,ఇన్సెంటీవ్స్ కింద డబ్బులు ఇస్తుంది. అవి కూడా భూ యజమానులకే వెళ్తున్నాయి.

- భూములను కౌలుకు ఇచ్చిన యజమానులు ఆ గ్రామంలో ఎక్కువ మంది ఉండటం లేదు. వీరంతా వివిధ పట్టణాల్లో ,రాష్ట్రాల్లో, వివిధ దేశాల్లో నివసిస్తున్నారు. వాళ్ళ భూమికి రక్షణ అవసరం. అటువంటి నేపథ్యంలో భూమిని కౌలుకు ఇచ్చి కౌలురైతును సంరక్షుడిగా పెట్టుకుంటున్నారు. అంటే కాపల దారుడు గానూ, వాచ్మెన్ గానూ ఉంటున్నాడు

- భూమిని కౌలుకు తీసుకున్న కౌలు రైతు ఆ భూమిలో రాళ్లు, రప్పలు ప్రతి సంవత్సరం తీసి వేసి భూమిని నిరంతరం శుభ్రం చేస్తూ తన శ్రమ ద్వారా ఆ భూమి యెక్క విలువను పెంచుతాడు. భూ యజమాని అవసరమై ఆ భూమిని అమ్మకానికి పెట్టినప్పుడు కొనుగోలుదారులు ఆ భూమిని చూసి ఎక్కువ రేటు పెట్టి కొనుగోలు చేయడానికి సిద్ధపడతారు. ఇది ఒక ప్రయోజనం.

- ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో భూ యజమాని ఇంట్లో శుభ, అశుభ కార్యక్రమాలు జరిగిన నేపథ్యంలో భూమిని కౌలు తీసుకున్న కౌలు రైతులు ఆ ఇంటికెళ్లి కొన్ని పనులు చేయవలసి ఉంటుంది. అది వివిధ రూపాల్లో ఉంటుంది. కొన్ని పనులకు విలువ కట్టలేం. ఇది ఒక రకమైన సామాజిక (వెట్టిచాకిరి) సర్వీసు. భూమిని కౌలుకి ఇచ్చాడనే దృక్పథంతో కౌలు రైతులు కొన్ని పనులు చేస్తారు. ఇది కూడా భూ యజమానికి ప్రయోజనమే.

- ఇవి గాకుండా ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటల దెబ్బతింటే వచ్చే ఇన్ పుట్ సబ్సిడీ మరియు పంటల భీమా పరిహారం భూ యజమానికే పోతాయి పెట్టుబడి పెట్టిన కౌలురైతుకు కనీసం ఖర్చు కూడా రాకుండా వీధిలో పడతాడు.

- కౌలు దోపిడీ, వడ్డీ దోపిడీ, మార్కెట్ దోపిడీ, ఇన్ పుట్ ధరల దోపిడీ (విత్తనాలు,ఎరువులు పురుగు మందులు ధరలు నిరంతరం పేరుగుదల)వీటికి తోడు ప్రకృతి విపత్తులతో కౌలురైతులు అల్లాడిపోతున్నారు.

- చెమట చుక్క చిందించకుండానే భూ యజమాని అనేక ప్రయోజనాలు పొందుతున్నాడు.

- పంట వేసినప్పుడు దిగుబడి వస్తుందో రాదో,మద్దతు ధర దక్కుతుందో లేదో, కనీసం పెట్టిన పెట్టుబడి వస్తుందో, రాదో అని తీవ్రమైన ఆందోళనతో కౌలురైతు మానసికంగా కృంగిపోతుంటారు.


- తద్వారా అనేక రోగాలకు, రుగ్మతలకు గురవుతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక వేరే మార్గం లేక ప్రభుత్వాలు కనుకరించక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. భాదిత కుటుంబాలకు కౌలుగుర్తింపు కార్డు (భూ యజమాని కార్డు ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో) లేకపోవడం చేత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎక్స్ గ్రేషియా అందనటువంటి దయనీయమైన స్థితిలో కౌలు ఉన్నారు.
- ఓట్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణమాఫీ పథకం పెడితే బ్యాంకులో ఉన్న రుణాలను మాత్రమే మాఫీ చేస్తున్నారు. దీని వల్ల కౌలురైతులకు ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఈ పథకాల ద్వారా భూ యజమానులే లబ్ధి పొందుతున్నారు.
- ఒక మాటలో చెప్పాలంటే యజమానిని బతికించడం కోసమే కౌలురైతులు బతుకుతున్నారా? అన్నఆలోచన రాకతప్పడం లేదు. భూమిని కౌలుకు ఇచ్చిన భూ యజమానులకు( వ్యవసాయానికి సంబంధించిన) ఎటువంటి ఆందోళనలు,మానసిక వత్తిడి లేకుండా ప్రశాంతంగా, ఏ రోగాలు లేకుండా జీవితం గడుపుతున్నారు. పైగా కౌలురైతులపై వివిధ ఆరోపణలు చేస్తుంటారు.
- ప్రస్తుతం రాష్ట్రంలో 25శాతం మంది భూ యజమానులే సొంతంగా వ్యవసాయం చేసుకుంటున్నారు.
- మరి కొంత మంది సొంత భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని పంటలు పండిస్తున్నారు.
- ముఖ్యంగా సొంత భూమి లేని పేదలు కౌలుకు భూమి తీసుకుని సాగు చేసే వారు గణనీయంగా ఉన్నారు.

**ఇది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కౌలు రైతుల ప్రాథమిక స్థితి ...**

◆◆◆

## మీకు స్వంత వ్యవసాయ భూమి ఉందా?

| వివరాలు | శాతము |
| --- | --- |
| ఉంది | 47.7% |
| లేదు | 52.3% |




## ఉంటే ఎంత వ్యవసాయ భూమి ఉంది?

| వ్యవసాయ భూమి (ఎకరాలలో) | శాతము |
|---|---|
| 0.1 గుంట నుండి 1 ఎకరం | 18.6% |
| 1 ఎకరం నుండి 3 ఎకరం | 55.0% |
| 3 ఎకరాలకు పైగా | 26.4% |


## మీకు స్వంత వ్యవసాయ భూమి ఉన్న తరువాత కూడా కౌలు చేయడానికి కారణం ఏమిటి?

| సమస్యలు | శాతము |
|---|---|
| ఆర్థిక ఇబ్బందులు | 63.3% |
| వ్యవసాయంపై ఆసక్తి | 5.9% |
| లాభసాటిగా ఉంటుందని | 2.1% |
| చెప్పలేము | 1.9% |
| ఇతర కారణాలు | 26.8% |




## మీరు ఎన్ని సంవత్సరాలుగా కౌలు రైతుగా ఉన్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| 1 నుండి 5 సం | 27.0% |
| 6-10 సం | 20.0% |
| 11-20 సం | 17.4% |
| 20 సం.లకుపైగా | 35.5% |




## మీరు ఎంత భూమి కౌలుకు తీసుకున్నారు?

| వ్యవసాయ భూమి (ఎకరాలలో) | శాతము |
|---|---|
| ఒక ఎకరం కంటే తక్కువ | 5.7% |
| 1 నుండి 3 ఎకరాలు | 43.6% |
| 4 నుండి 10 ఎకరాలు | 34.8% |
| 10 ఎకరాలకు పైగా | 15.9% |



## మీరు కౌలు రైతుగా ఉండటం వల్ల సామాజికంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా?

| సమస్యలు | శాతము |
|---|---|
| ఎదుర్కొంటున్నాం | 31.2% |
| ఎదుర్కోవడం లేదు | 68.8% |





**Note:** సామాజికంగా అంటే స్థానికంగా ఉండే భూ యజమానులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు కౌలురైతులు కొంత ఉచితంగా సర్వీస్ చేయవలసి వస్తుంది.మరోక అంశం ఏమిటంటే బలహీన, బడుగు వర్గాలకు ఎక్కువ వడ్డీకి, తమ సామాజిక వర్గానికి తక్కువ వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. కౌలు రేట్లు విషయంలో కూడా అటువంటి వ్యత్యాసాలు కనపడుతున్నాయి.

## మీరు కౌలు రైతులు కావడం వల్ల మీరు గాని మీ కుటుంబసభ్యులు గాని ఇతర పనులకు వెళ్తున్నారా?

| వివరాలు | శాతము |
|---|---|
| వెళ్తున్నాం | 43.5% |
| వెళ్లడం లేదు | 23.3% |
| మా పొలంలోనే పనిచేసుకుంటున్నాం | 33.2% |


## మీరు కౌలు ఒప్పందం భూయజమానితో ఏ రూపంలో చేసుకున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| మాట ఒప్పందం | 92.3% |
| రాతపూర్వక ఒప్పందం | 3.9% |
| రెవెన్యూ రికార్డులలో నమోదు ద్వారా | 2.6% |
| ఇతరములు | 1.3% |



## భూయజమాని ప్రతీ సంవత్సరం మీకు కౌలుకు భూమి ఇస్తున్నారా? అకస్మాత్తుగా కౌలుకు ఇవ్వడం లేదా?

| వివరాలు | శాతము |
|---|---|
| ప్రతీ సంవత్సరం ఇస్తున్నారు | 85.9% |
| కౌలు రైతును మారుస్తున్నారు | 12.3% |
| అప్పుడప్పుడు ఇవ్వడం లేదు | 1.8% |




## భూయజమాని మీకు కౌలుకు ఇవ్వకుండా అకస్మాత్తుగా తొలగించడానికి కారణం ఏమిటి?

| వివరాలు | శాతము |
|---|---|
| కౌలు సమయానికి చెల్లించకపోవడం | 63.3% |
| కౌలు పెంచడం | 23.3% |
| కారణం లేకుండా | 13.3% |

**Note:** ఒక్కరికే కౌలుకి ఇస్తే భూమి మీద కౌలు రైతులకు హక్కులు వస్తాయని ఆందోళన మనసులో భూ యజమానులకు ఉందని కౌలురైతులు చెబుతున్నారు.


## మీరు ఏ పంటలు పండిస్తున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| వరి | 53.9% |
| పత్తి | 10.5% |
| మినుములు | 10.5% |
| మిరప/టమాటా | 7.7% |
| జొన్నలు | 3.9% |
| కూరగాయలు | 3.8% |
| శనగలు | 1.9% |
| పొగాకు | 1.3% |
| బొప్పాయి | 1.1% |
| మొక్కజొన్న | 0.5% |
| ఇతర పంటలు | 5.0% |



## మీరు కౌలు రూపంలో సంవత్సరానికి ఎకరానికి భూయజమానికి ఎంత చెల్లిస్తున్నారు?


| వివరాలు | శాతము |
|---|---|
| 10000 వేల కన్నా తక్కువ | 22.4% |
| 10000 నుండి  25000 | 27.3% |
| 25000 నుండి  35000 | 8.7% |
| 35000 వేల పైన | 5.1% |
| 10 నుండి  15 బస్తాలు (ధాన్యం) ఒక ఎకరాకు | 14.5% |
| 15 నుండి  20 బస్తాలు  (ధాన్యం)ఒక ఎకరాకు | 8.7% |
| 20 నుండి  30 బస్తాలు  (ధాన్యం)ఒక ఎకరాకు | 13.2% |




**Note:** కౌలు రెండు విధాలుగా చెల్లిస్తున్నారు - నగదు రూపంలో మరియు పంటలో భాగం  (ధాన్యం)

## భూయజమానికి కౌలు ఏ రూపంలో చెల్లిస్తున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| నగదు | 72.3% |
| పంటలో భాగం (ధాన్యం) | 26.1% |
| బ్యాంకు ద్వారా | 0.9% |
| రెండూ | 0.7% |




## భూ యజమానులకు మీరు చెల్లిస్తున్న కౌలు రేట్లు గత కొన్ని సంవత్సరాల్లో ఏవిధంగా మారాయి?

| వివరాలు | శాతము |
|---|---|
| పెరగలేదు | 53.6% |
| పెరిగాయి | 43.0% |
| తగ్గాయి | 3.4% |

**Note :** చాల చోట్ల గత సంవత్సరం నుండి కౌలు 2000 నుండి 5000 వరకు పెరిగింది (బస్తాల్లో చేస్తే 1 నుండి 3 బస్తాలవరకు పెంచారు )

# కౌలురైతుగా మీరు ఎదుర్కొంటున్న ప్రధానమైన ఆర్థిక సమస్యలు ఏమిటి?

| వివరాలు | శాతము |
|---|---|
| విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలిరేట్లు, యంత్రాలు | 67.2% |
| అధిక కౌలు | 12.5% |
| గిట్టుబాటుధర | 10.8% |
| అధిక వడ్డీలతో అప్పులు | 5.5% |
| మార్కెటింగ్ సమస్యలు | 4.0% |




## మీకు ప్రస్తుతం ఎంత అప్పు ఉంది?

| వివరాలు | శాతము |
|---|---|
| 50000 వేల కన్నా తక్కువ | 9.0% |
| 50000 నుండి 150000 | 21.5% |
| 150000 నుండి 300000 | 34.6% |
| 300000 నుండి 500000 | 14.5% |
| 500000 పైన | 20.4% |

## మీరు వ్యవసాయానికి కావాల్సిన పెట్టుబడికి ఎవరిపై ఆధారపడుతున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| వడ్డీవ్యాపారస్థులు | 38.1% |
| వ్యాపారస్థులు/ దళారులు | 28.8% |
| కో-ఆపరేటివ్ బ్యాంకులు | 13.5% |
| భూయజమానులు | 12.7% |
| జాతీయబ్యాంకులు | 2.5% |
| బంధువులు | 2.3% |
| గోల్డ్ లోన్ | 1.3% |
| మిల్లర్లు | 0.4% |
| కుటుంబసభ్యులు | 0.4% |



## ప్రయివేటు వ్యక్తుల దగ్గర మీరు తీసుకునే అప్పుకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారు?


| వివరాలు (రూపాయలలో) | శాతము |
|---|---|
| 1 రూపాయి | 1.8% |
| 1.5 రూపాయిలు | 6.7% |
| 2 రూపాయిలు | 79.0% |
| 2.3 రూపాయిలు | 0.3% |
| 3 రూపాయిలు | 8.2% |
| 4 రూపాయిలు | 0.5% |
| 5 రూపాయల పైన | 3.6% |

## మీకు సంవత్సరానికి వ్యవసాయం చేయడానికి ఎంత పెట్టుబడి అవసరం అవుతుంది?

| వివరాలు | శాతము |
|---|---|
| 10000 నుండి 25000 | 7.2% |
| 25000 నుండి 40000 | 34.8% |
| 40000 నుండి 60000 | 23.8% |
| 60000 వేల కన్నా పైన | 34.3% |

## మీరు బ్యాంకుల నుండి పంటరుణాలు పొందగలుగుతున్నారా?


| వివరాలు | శాతము |
| --- | --- |
| పొందగలుగుతున్నాం | 7.3% |
| పొందలేకపోతున్నాం | 92.7% |




**Note : సొంత భూమి ఉన్నవాళ్ళు మాత్రమే వాళ్ళ భూమి మీద రుణాలు తీసుకుంటున్నారు?**


## రుణం పొందితే ... మీరు బ్యాంకు నుండి పంట రుణాల కింద ఎంత తీసుకున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| పొందటంలేదు | 96.6% |
| సొంత పొలం నుండి ఋణము తీసుకుంటున్నాము | 3.4% |



## పొందకపోతే .... దానికి కారణాలు ఏమిటి?

| వివరాలు | శాతము |
|---|---|
| భూయజమాని సహకరించకపోవడం | 72.4% |
| కౌలురైతులకు రుణసదుపాయం లేకపోవడం | 18.1% |
| పై రెండు | 9.5% |





**Note:** కౌలుకి ఇచ్చిన భూములు పై భూ యజమాని ముందుగానే పంట రుణాలు తీసుకుంటున్నారు. కొంతమంది భూ యజమానులు బ్యాంకుకు బకాయి ఉంటే వారి భూములు సాగు చేస్తున్న కౌలురైతులకు పంటరుణాలు ఇవ్వడం లేదు.

## కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు, సహాయం అందుతోందా?

| వివరాలు | శాతము |
|---|---|
| అందుతుంది | 3.4% |
| అందడం లేదు | 96.6% |

## కౌలు రైతులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయాలు, రుణాలు, సబ్సిడీలు వారికి అందకుండా భూయజమానులే పొందుతున్నారా? లేక కౌలు రైతులు పొందుతున్నారా?

| వివరాలు | శాతము |
|---|---|
| కౌలురైతులే పొందుతున్నారు | 10.2% |
| భూయజమానులు పొందుతున్నారు | 88.8% |
| ఇద్దరు పొందుతున్నారు | 0.9% |





**Note:** ఒక పంట నష్టపరిహారం మాత్రమే కొంత మంది కౌలు రైతులు పొందుతున్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకాలు పొందడానికి కౌలురైతులకు యాక్సెస్ ఉందా?

| వివరాలు | శాతము |
|---|---|
| రైతుభరోసా | 5.4% |
| ఇన్‌పుట్ సబ్సిడీలు | 1.5% |
| పంటబీమా | 3.5% |
| పంటనష్టపరిహారం | 1.7% |
| ఏమీలేవు | 87.9% |

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పొందడానికి యాక్సెస్ లేకపోవడానికి ప్రధానకారణం ఏమిటి?

| వివరాలు | శాతము |
|---|---|
| కౌలురైతులకు గుర్తింపు లేకపోవడం | 91.8% |
| డాక్యుమెంటేషన్ సమస్యలు | 8.2% |



## మీకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు గుర్తింపు కార్డును ఇచ్చిందా?


| వివరాలు | శాతము |
|---|---|
| ఇచ్చింది | 12.3% |
| ఇవ్వలేదు | 87.7% |

## ఈ క్రాపింగ్ బుకింగ్‌లో మీరు మీ పేరును నమోదు చేసుకున్నారా?

| వివరాలు | శాతము |
|---|---|
| నమోదు చేసుకున్నాం | 8.4% |
| నమోదు చేసుకోలేదు | 91.4% |
| పెండింగ్‌లో ఉంది | 0.2% |

## పంటల బీమాను మీరు చేయించుకున్నారా?

| వివరాలు | శాతము |
|---|---|
| చేయించుకున్నాం | 0.9% |
| చేయించుకోలేదు | 99.1% |



## మీరు ఏదైనా పంట సాగుచేయడానికి ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| 10000 నుండి 20000 | 13.3% |
| 20000 నుండి 40000 | 33.8% |
| 40000 నుండి 60000 | 21.5% |
| 60000 పైన | 26.5% |
| చెప్పలేము | 5.0% |

## మీరు కౌలు చేస్తున్న భూమిలో మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఎంత మంది శ్రమిస్తున్నారు?

| కుటుంబ సభ్యుల వివరాలు | శాతము |
|---|---|
| 1 | 5.3% |
| 2 | 43.6% |
| 3 | 19.5% |
| 4 | 24.8% |
| 5 | 2.6% |
| 5 మంది పైన | 4.2% |

## మీరు కౌలు చేస్తున్న భూమిలో మీ కుటుంబసభ్యులు కాకుండా ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| 1-5 | 2.9% |
| 5-10 | 5.2% |
| 10 మంది పైన | 12.5% |
| అధిక శాతము | 71.9% |
| చెప్పలేము | 7.5% |

## మీరు సంవత్సరానికి కూలీలకు ఎంత సొమ్ము చెల్లిస్తున్నారు?


| వివరాలు | శాతము |
|---|---|
| 5000 కంటే తక్కువ | 1.5% |
| 5000 నుండి 20000 | 2.1% |
| 20000 నుండి 35000 | 7.9% |
| 35000 పైన | 9.6% |
| అధిక శాతము | 69.8% |
| చెప్పలేము | 9.2% |

## మీరు కౌలుకు సాగుచేస్తున్న భూమిలో ఒక పంటకు సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది?

| వివరాలు | శాతము |
|---|---|
| 5000 కంటే తక్కువ | 4.2% |
| 5000 నుండి 10000 | 3.1% |
| 10000 నుండి 25000 | 5.4% |
| 25000 పైన | 28.1% |
| లాభం లేదు నష్టం లేదు | 19.4% |
| నష్టం వస్తుంది | 15.4% |
| చెప్పలేము | 24.4% |


## మీ ఖర్చులుపోను సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది?

| వివరాలు | శాతము |
|---|---|
| లాభం వస్తుంది | 12.5% |
| ఏమీ మిగలడం లేదు | 49.4% |
| నష్టంవస్తోంది | 38.1% |



## కౌలు రైతులు పండించిన పంటలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అనుకుంటున్నారా? లేక ప్రయివేటు మార్కెట్లో అమ్ముకుంటున్నారా?

| వివరాలు | శాతము |
|---|---|
| ప్రయివేటు మార్కెట్లో | 79.5% |
| ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో | 14.3% |
| దళారులకు | 6.2% |




## మీరు పండించిన పంటకు మద్దతు ధర లభిస్తోందా?

| వివరాలు | శాతము |
|---|---|
| మద్దతు ధర లభిస్తోంది | 3.8% |
| మద్దతు ధర లభించడం లేదు | 96.2% |

## కౌలు రైతులను భూయజమాని నీటివనరులు, బోర్‌వెల్స్ ఉపయోగించుకోవడానికి అనుమతిస్తారా?

| వివరాలు | శాతము |
|---|---|
| అనుమతిస్తారు | 23.8% |
| అనుమతించరు | 19.8% |
| వినియోగించడానికి అదనంగా చెల్లించాలి | 19.1% |
| వర్షంపై ఆధారపడిన పొలాలు | 15.7% |
| ఇతరములు | 21.6% |




## కౌలు రైతుల సమస్యలను రాజకీయపార్టీలు పట్టించుకుంటున్నాయా?

| వివరాలు | శాతము |
|---|---|
| పట్టించుకోవడం లేదు | 92.1% |
| పట్టించుకుంటున్నాయి | 6.1% |
| తెలియదు | 1.9% |

## కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీరు భావిస్తున్నారు?

| వివరాలు | శాతము |
|---|---|
| తక్కువ వడ్డీకే రుణాలు | 27.4% |
| కౌలు రైతుకు గుర్తింపు కార్డు | 22.7% |
| కనీస మద్దతు ధర | 12.9% |
| పెట్టుబడికి రుణాలు | 10.9% |
| కౌలు రైతు రుణమాఫీ | 10.5% |
| రాయితీ ఎరువులు | 5.8% |
| అన్నదాత సుఖీభవ | 2.1% |
| పంట బీమా | 1.5% |
| ఇతరములు | 6.2% |



## కౌలు రైతుల సంక్షేమం విషయంలో ఏ ప్రభుత్వం పని తీరు బాగుంది?

| వివరాలు | శాతము |
|---|---|
| రాష్ట్రప్రభుత్వం | 3.4% |
| రెండూ ప్రభుత్వాలు | 6.4% |
| ఎవరు కాదు | 90.2% |



# ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం



ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం, దాసరి భవన్, హనుమాన్ పేట,
విజయవాడ - 520003. సెల్ నెంబర్ 9490098050.